క్లుప్తంగా

పోలింగ్ కేంద్రాల పరిశీలన

సైదాపురం: మండలంలోని ఊటుకూరు, పొక్కందల, తురిమెర్ల గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను బుధవారం ఊటుకూరు క్లస్టర్ ఎన్నికల అధికారి, వ్యవసాయ అధికారి హైమావతి పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ త్వరలో జరగబోవు సార్వత్రిక ఎన్నికలకు పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు సమకూర్చుతున్నట్లు చెప్పారు.

చిన్నారులకు వ్యాక్సినేషన్

దొరవారిసత్రం: తొగరాముడి పీహెచ్‌సీలోని మొదుగుళపాళెం గ్రామంలోని చిన్నారులకు బుధవారం వైద్య సిబ్బంది వ్యాక్సిన్ వేశారు. పుట్టిన ప్రతి బిడ్డకూ తప్పనిసరిగా వ్యాక్సిన్ వేయించాలని వైద్యులు సూచించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ ఎస్ జనార్ధనయ్య, పీహెచ్ఎన్ వరలక్ష్మి, హెల్త్ అసిస్టెంట్ జనార్ధన్, ఏఎన్ఎం కామేశ్వరి, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ వేగవంతం

గూడూరు రూరల్ : నవరత్నాలు– పేదలందరికి ఇళ్లు కార్యక్రమంలో భాగంగా జగనన్న లేఔట్లలో ఇచ్చిన ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఎంపీడీవో కె.రామచంద్ర ఆదేశించారు. ఆయన బుధవారం పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ డిజిటల్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గూడూరు మండలంలో 1,027 మందికి ఇళ్ల పట్టాలు ఇవ్వగా 713 మందికి రిజిస్ట్రేషన్లు పూర్తిచేసి డాక్యుమెంట్లు అందజేశామన్నారు. మిలిగిన వారికి కూడా త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.

బీసీ సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



బీదా మస్తాన్‌రావును గజమాలతో సత్కరిస్తున్న నాయకులు

సైదాపురం: బీసీ సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎంపీ బీదా మస్తాన్‌రావు తెలిపారు. ఆయన బుధవారం పలు అభివృద్ధి పనులు ప్రారంభించేందుకు సైదాపురం వచ్చారు. ఆయనను మండల శ్రీకృష్ణ సేవా సంఘం నేతలు గజమాలతో సన్మానించారు. ఆయన మాట్లాడుతూ యాదవ సంఘం అభివృద్ధికి సహాయం అందిస్తానని తెలిపారు. మండల కన్వీనర్ రవికుమార్‌యాదవ్, నేతలు నలగర్ల సుధీర్, కె.మోహన్‌రావు, యరగర్ల అనిల్, ఆవుల సాంబయ్య, ఆవులమురళి, బూతు శ్రీధర్, కూకటి వెంకటేశ్వర్లు, శ్రీనయ్య, పి శివశంకర్‌యాదవ్, బీఎస్‌యాదవ్, ఉపసర్పంచ్ బి శివకుమార్‌యాదవ్, మనోహర్‌యాదవ్, అనిల్‌యాదవ్, లోకేష్, ప్రసాద్ పాల్గొన్నారు.

108లో సుఖ ప్రసవం



బిడ్డను అందజేస్తున్న ఈఎంటీ శుభాకర్

తడ: మండలంలో బుధవారం గర్భిణి 108లో ఆడబిడ్డకు జన్మనిచ్చింది. గొల్లలముల్లు గ్రామానికి చెందిన చిట్టిబాబు భార్య కల్పన(20)కు బుధవారం నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు 108కు సమాచారం ఇచ్చారు. 108 సిబ్బంది కల్పనను సూళ్లూరుపేటకు తరలిస్తుండగా చెంగాళమ్మ ఆలయ సమీపంలోకి వచ్చే సరికి నొప్పులు ఎక్కువ కావడంతో ఈఎంటీ శుభాకర్, పైలెట్ మణికంఠ కాన్పు చేసేందుకు సిద్ధమయ్యారు. బొడ్డుతాడు బిడ్డ మెడకు చుట్టుకుని ఉండటంతో కాన్పు కొంత ఇబ్బంది కలిగించినా ఎట్టకేలకు సుఖ ప్రసవం చేశారు. తల్లీబిడ్డ క్షేమంగా ఉండడంతో కుటుంబ సభ్యులు 108 సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వారిని ఇంటికి పంపారు.

కండలేరు జలాశయాన్ని సందర్శించిన ఎస్ఈ

రాపూరు: కండలేరు జలాశయాన్ని బుధవారం తెలుగుగంగ ఎస్ఈ రాధాకృష్ణమూర్తి సందర్శించారు. అనంతరం అధికారులతో సమీక్షించారు. హెడ్ రెగ్యులేటర్, పిన్నేరువాగు బ్రాంచ్ కెనాల్‌ను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ తిరుపతి, నెల్లూరు జిల్లాల ప్రజలకు తాగునీటి అవసరాల నిమిత్తం కాలువల ద్వారా నీటిని విడుదల చేస్తున్నట్లు చెప్పారు. రైతులు నీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కండలేరు జలాశయం ఈఈలు విజయకుమార్‌రెడ్డి, శ్రీనివాసరావు, డీఈ విజయరామిరెడ్డి, ఏఈ తిరుమలయ్య పాల్గొన్నారు.

ఘనంగా ఎంపీపీ జన్మదిన వేడుకలు



ఎంపీపీ గురవయ్యను సత్కరిస్తున్న నేతలు

గూడూరు రూరల్ : ఎంపీపీ బూదూరు గురవయ్య జన్మదినాన్ని బుధవారం అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వైఎస్సార్‌సీపీ నేతలు జరుపుకున్నారు. భారీ కేక్‌ను కట్‌చేసి పంచిపెట్టారు. ఎంపీపీ మాట్లాడుతూ వలంటీర్‌గా ఉన్న తనను సీఎం జగనన్న ఎంపీపీ చేశారని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు రాజకీయంగా ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు. ఈ విషయాన్ని గుర్తించి మళ్లీ సీఎంను చేసుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. వైస్ ఎంపీపీ మెడనూలు శ్రీనివాసులురెడ్డి, యువజన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండూరు సునీల్‌రెడ్డి, 24 సొసైటీ డైరెక్టర్లు కృష్ణయ్య, రవిరాజు, సర్పంచ్ బల్లి వెంకటేశ్వర్లు, మహేంద్రయాదవ్, అల్లం వెంకటేశ్వర్లు, వెంకటరమణారెడ్డి, వెంకటేశ్వర్లు, చంద్రమోహన్ యాదవ్, అశోక్ పాల్గొన్నారు.

ప్రజల ఇంటి వద్దకే వైద్యం



ఆరోగ్య కేంద్రం శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న నేతలు



సీసీ రోడ్డు శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి, బీదమస్తాన్, గురుమూర్తి



రిబ్బన్ కత్తిరించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనాన్ని ప్రారంభిస్తున్న నాయకులు

సైదాపురం: ముఖ్యమంత్రి జగనన్న ప్రభుత్వం ప్రజల ఇంటి వద్దకే వైద్యం అందిస్తోందని వైఎస్సార్ సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి, ఎంపీలు బీదా మస్తాన్‌రావు, గురుమూర్తి తెలిపారు. వారు బుధవారం సైదాపురంలో రూ.1.50 కోట్లతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, రూ.25 లక్షల ఎంపీ నిధులతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు. వారు మాట్లాడుతూ సైదాపురం మండల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో పనిచేస్తోందన్నారు. ఇందులో భాగంగా రూ.కోట్లు వెచ్చించి పలు అభివృద్ధి పనులు చేపట్టినట్టు గుర్తు చేశారు. దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి రెండు అడుగులు ముందుకేసి 108, ఆరోగ్యశ్రీ పథకాలు ప్రజలకు అందించారని చెప్పారు. నేడు ఆయన తనయుడు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాలుగు అడుగులు ముందు కేసి 108 సేవలను విస్తృతం చేయడంతో పాటు, ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.25 లక్షలకు పెంచారని వివరించారు. ఇంటి వద్దకే మెరుగైన వైద్య సేవలు అందించడానికి ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాలు అమలుచేస్తున్నారని చెప్పారు. సైదాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధికి రూ.2 కోట్లు మంజూరు చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇన్‌చార్జి డీఎంహెచ్‌ఓ ఖాదర్‌వలీ, మండల కన్వీనర్ రవికుమార్, ప్రభాకర్‌రెడ్డి, సొసైటీ అధ్యక్షులు గోగినేని శివకుమార్, జేసీఎస్ కన్వీనర్లు గుంటమడుగు శ్రీనివాసులురాజు, మండల వైఎస్ ఎంపీపీ తిరకాల భాస్కర్, మాజీ సర్పంచ్ బండి వెంకటేశ్వర్లురెడ్డి, సర్పంచ్ వరప్రసాద్‌రాజు, పార్టీ ఉపాధ్యక్షులు రాజశేఖర్‌నాయుడు, మండల నేతలుమాలకొండారెడ్డి, రామ్‌గోపాల్‌రెడ్డి రాఘవరెడ్డి, సుబ్బారెడ్డి, దయాకర్‌రెడ్డి, మనోహర్, ప్రసాద్‌రాజు, విజయభాస్కర్, వీరాస్వామి, బీఎస్‌యాదవ్, రాధారెడ్డి, సైదాపురం సర్పంచ్ శారద ఎంపీటీసీ పద్మ, మాజీ సొసైటీ అధ్యక్షుడు మోహన్‌రావు తదితరులున్నారు.

సహకార బ్యాంకుల అభివృద్ధికి కృషి



ఎమ్మెల్యే సంజీవయ్య, చైర్మన్ సత్యనారాయణ రెడ్డిని గజమాలతో సత్కరిస్తున్న అధికారులు

- వ్యవసాయాన్ని పండగ చేసిన సీఎం జగన్
- ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య
- కోఆపరేటివ్ బ్యాంకు భవనాల ప్రారంభం

నాయుడుపేట టౌన్ : రాష్ట్రంలోని సహకార బ్యాంకుల అభివృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య తెలిపారు. ఆయన బుధవారం డీసీసీబీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డితో కలిసి నాయుడుపేట కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ నూతన భవనాలను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ వ్యవసాయం దండగా అని చంద్రబాబు అన్నారని తెలిపారు. నేడు సీఎం జగనన్న రైతులకు అండగా నిలిచి వ్యవసాయాన్ని పండగలా చేసుకునేలా చేశారని వివరించారు. గత టీడీపీ పాలనలో సహకార బ్యాంకులను నిర్వీర్యం చేశారని ఆరోపించారు. నేడు సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి హయాంలో కార్పొరేట్ బ్యాంకుల కంటే తక్కువ వడ్డీలకు రుణాలు మంజూరు చేసేలా చర్యలు తీసుకున్నారని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఆదరించి మనసున్న మారాజు జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుందామని పిలుపునిచ్చారు. డీసీసీబీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ జాతీయ బ్యాంకులకు దీటుగా కోఆపరేటివ్ బ్యాంకుల ద్వారా రైతులతో పాటు వ్యాపారులు, అన్ని వర్గాల వారికి బ్యాంకింగ్ సేవలను అందిస్తున్నట్లు తెలిపారు. తమకంటే ముందు రూ.700 కోట్ల లావాదేవీలు ఉండగా ప్రస్తుతం రూ.2,500 కోట్లకు పెంచినట్టు గుర్తు చేశారు. అనంతరం సహకార బ్యాంకు నూతన కార్యాలయం, శిలాఫలకం, స్ట్రాంగ్ రూం, ఏటీఎం, మొబైల్ ఏటీఎం, తదితర విభాగాలను ఎమ్మెల్యే సారథ్యంలో ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే, చైర్మన్‌ను బ్యాంకు అధికారులు గజ మాలతో ఘనంగా సత్కరించారు. మున్సిపల్ చైర్ పర్సన్ కే దీపిక, ఎంపీపీలు ధనలక్ష్మీ, జీ అరుణ రెడ్డి, పీ శేఖర్ రెడ్డి, పెళ్లకూరు జెడ్పీటీసీ ప్రిస్కిల్లా, నాయకులు తంబిరెడ్డి సుబ్రమణ్యం రెడ్డి, కామిరెడ్డి రాజారెడ్డి, కట్టా కమలాకర్ రెడ్డి, కే మాధవ రెడ్డి, భక్తవత్సల్ రెడ్డి, కే చెంచయ్య, బ్యాంకు జిల్లా సీఈవో శ్రీనివాసరావు, డీజీఎంలు వై దయాకర్ రెడ్డి, ఉష, మధు, జీఎం సరిత, బ్రాంచి మేనేజర్ హరికృష్ణ కుమార్ పాల్గొన్నారు.

పార్టీ విజయంలో బూత్ కన్వీనర్ల పాత్ర కీలకం



మాట్లాడుతున్న మేరిగ మురళీధర్

గూడూరు రూరల్ : వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయం సాధించాలంటే బూత్ కన్వీనర్లు క్షేత్రస్థాయిలో 45 రోజులు కష్టపడి పనిచేయాలని ఆ పార్టీ గూడూరు సమన్వయకర్త, ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ దిశా నిర్దేశం చేశారు. ఆయన బుధవారం గూడూరులోని సనత్‌నగర్‌లో ఉన్న వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మేం సిద్ధం.. మా బూత్ సిద్ధం కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా గూడూరు పట్టణం, రూరల్, చిల్లకూరు మండలాలకు చెందిన బూత్ కన్వీనర్లతో సమీక్షించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో బూత్ కన్వీనర్‌తో పాటు ముగ్గురు కోర్ కమిటీ సభ్యులు ఉంటారని తెలిపారు. వారిలో స్థానికంగా ఉండే వలంటీర్, గృహ సారథులు ఉంటారని పేర్కొన్నారు. 2019 ఎన్నికల్లో బూత్ కన్వీనర్ల సారథ్యంలోనే ఘన విజయం సాధించామని గుర్తు చేశారు. 2024 ఎన్నికల్లోనూ బాధ్యతగా పని చేయాలని సూచించారు. చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. పట్టణ ప్రాంతంలోని ప్రతి వార్డులోనూ 50 మంది కార్యకర్తలను ఎంపిక చేసి పోలింగ్ 85 శాతం వరకు చేసేలా కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్ పర్సన్ పొణకా దేవసేనమ్మ మాట్లాడుతూ సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నారని, చేసిన మంచిని ప్రజలకు వివరించి ఓట్లు అడగాలని పిలుపునిచ్చారు. మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కోడూరు కల్పలత మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి కార్యకర్తల బలం, పేద ప్రజల ఆశీస్సులు మెండుగా ఉన్నాయన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ బూదూరు గురవయ్య, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు బొమ్మిడి శ్రీనివాసులు, వైస్ ఎంపీపీ శ్రీనివాసులురెడ్డి, యువజన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండూరు సునీల్‌రెడ్డి, నాసిన నాగులు, బాబురెడ్డి, రాజారెడ్డి, మైనారిటీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మగ్దూమ్, జేసీఎస్ కన్వీనర్ రాఘవరెడ్డి, నారాయణరెడ్డి, గోపీయాదవ్, నరసయ్య, క్రిష్ణయ్య, జనార్ధనరెడ్డి, క్రిష్టారెడ్డి, సర్పంచ్‌లు బల్లి వెంకటేశ్వర్లు, వసంత్‌రెడ్డి, రమణమ్మ, పెంచలయ్య, మస్తానయ్య, తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తల జోలికి వస్తే తాట తీస్తా..

వైఎస్సార్ సీపీ కార్యకర్తలను కొంతమంది ఫోన్‌లో బెదిరింపులకు పాల్పడి భయభ్రాంతులకు గురిచేస్తున్నారని మేరిగ మురళీధర్ తెలిపారు. తమ కార్యకర్తల జోలికి వస్తే తాట తీస్తామని హెచ్చరించారు. హైదరాబాద్‌లో ఉండే చంద్రబాబు, లోకేష్, బాలక్రిష్ణ పోటీ చేస్తున్న ప్రాంతాలు, వారు లోకలా, నాన్ లోకలా అని క్లారిటీ ఇచ్చి తర్వాత మాట్లాడాలని హితవుపలికారు.

సమష్టిగా పనిచేసి జగనన్నను గెలిపించుకుందాం



మాట్లాడుతున్న మేరిగ మురళీధర్

కోట : నాయకులు, కార్యకర్తలు సమష్టి కృషితో వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎంను చేసుకుందామని ఎమ్మెల్సీ, వైఎస్సార్ సీపీ గూడూరు నియోజకవర్గ సమన్వయకర్త మేరిగ మురళీధర్ పిలుపునిచ్చారు. ఆయన బుధవారం అల్లారెడ్డి శ్యాంసుందరరెడ్డి భవన్‌లో కోట, వాకాడు, చిట్టమూరు మండలాల బూత్ కన్వీనర్లు, ముఖ్య నాయకులతో సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ పార్టీ నేతలు, కార్యకర్తలు, బూత్ కమిటీల సభ్యులు ప్రతి కుటుంబాన్నీ కలిసి ప్రభుత్వం నుంచి జరిగిన మంచిని వివరించి ఫ్యాను గుర్తుకు ఓటు వేసేలా చూడాలన్నారు. మరోసారి జగనన్న రాకుంటే పేద ప్రజలు నష్టపోతారని వివరించారు. కొడవలూరు భక్తవత్సల్‌రెడ్డి మాట్లాడుతూ సచివాలయాల వారీగా జరిగిన అభివృద్ధిని సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందన్నారు. మండలాల పార్టీ కన్వీనర్లు పలగాటి సంపత్‌కుమార్‌రెడ్డి, భక్తవత్సల్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, అజిత్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, రమణారెడ్డి, ప్రసాద్‌గౌడ్, కస్తూరిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బూదనం సొసైటీ అధ్యక్షుడిగా శ్రీనివాసులురెడ్డి



శ్రీనివాసులురెడ్డి

చిల్లకూరు : బూదనం సొసైటీ అధ్యక్షుడిగా నెలబల్లిరెట్టపల్లికి చెందిన యల్లా శ్రీనివాసులురెడ్డి నియమితులయ్యారు. బూదనం సొసైటీ అధ్యక్షుడు సుబ్బారెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ క్రమంలో సొసైటీకి అధ్యక్షుడిగా యల్లా శ్రీనివాసులురెడ్డిని, సభ్యులుగా పారిచెర్ల గోపి, యనమల రమణయ్యను నియమించినట్టు గూడూరు కోఆపరేటివ్ సొసైటీస్ డిప్యూటీ రిజిస్ట్రార్ రవి రాజశేఖర్ తెలిపారు. తనను అధ్యక్షుడిగా ఎంపిక చేసేందుకు సహకారం అందించిన ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్, ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాద్‌రావుకు శ్రీనివాసులురెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా టైలర్స్‌డే

వెంకటగిరి రూరల్ : వెంకటగిరిలో బుధవారం టైలర్స్‌డేను ఘనంగా జరుపుకున్నారు. వెంకటగిరి టైలర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వెంకటసుబ్బయ్య, వైస్ ప్రెసిడెంట్ పరదేశి, సెక్రటరీ చంద్రశేఖర్ సభ్యులతో కలిసి పట్టణంలో ర్యాలీ చేశారు. అసోసియేషన్ ట్రెజరర్ సుధాకర్, జాయింట్ సెక్రటరీ సుబ్బరాయులు, సభ్యులు రాజశేఖర్, సుల్తాన్, ఖాదర్‌బాషా, జిలాని పాల్గొన్నారు.







శాస్త్ర, సాంకేతిక విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

సూళ్లూరుపేట రూరల్: మన్నారుపోలూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం జేవీవీ ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవం నిర్వహించారు. షార్ విశ్రాంత ఉద్యోగి జయచంద్రారెడ్డి విద్యార్థులకు భారత అంతరిక్ష పరిశోధన రంగంపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. సైన్స్ ప్రాజెక్టులు తయారు చేసిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఎంఈవోలు శ్రీనివాసులు రెడ్డి, శ్రీనయ్య, హెచ్ఎం రాజశేఖర్‌రెడ్డి, జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు చెంగయ్య పాల్గొన్నారు.

పెళ్లకూరులో..

పెళ్లకూరు: విద్యార్థులు శాస్త్ర, సాంకేతిక విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని హెచ్ఎంలు తెలిపారు. తాళ్వాయిపాడు, పాలచ్చూరు, చెంబేడు, పెళ్లకూరు, నెలబల్లి, శిరసనంబేడు జెడ్పీ హైస్కూళ్లలో బుధవారం జాతీయ సైన్స్ దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు పలు సైన్స్ ప్రాజెక్టులను ప్రదర్శించారు. అనంతరం విద్యార్థులకు క్విజ్, వక్తృత్వ, చిత్రలేఖన పోటీలు నిర్వహించి ప్రోత్సాహక బహుమతులు అందించారు. హెచ్ఎం దొరస్వామి, ముత్తుస్వామి పాల్గొన్నారు.

వెంకటగిరిలో..

వెంకటగిరి రూరల్: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో బుధవారం సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు పలు సైన్స్ ప్రాజెక్టులను ప్రదర్శించారు. పట్టణంలోని ప్రభుత్వ గురుకుల జూనియర్ కళాశాలలో భౌతికశాస్త్ర అధ్యాపకులు వరణాశి దుర్గా ప్రసాద్ ఆధ్వర్యంలో సైన్స్ వ్యాసాలు, విజ్ఞానశాస్త్ర పత్రికలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శారదాబాయ్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

డీవీ సత్రంలో..

దొరవారిసత్రం: మండలంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో బుధవారం జాతీయ సైన్స్‌డేను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు పలు ప్రాజెక్టులను ప్రదర్శించారు. ఎంఈవోలు మునిశేఖర్, కృష్ణయ్య విద్యార్థుల ప్రతిభను ప్రశంసించారు. కల్లూరు జెడ్పీ పాఠశాలలో ప్రతిభ ఉత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

చిల్లకూరులో..

చిల్లకూరు: సైన్సుపై విద్యార్థి దశ నుంచే అవగాహన పెంచుకోవాలని మోమిడి ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రి వైద్యులు కలపాటి చంద్రశేఖర్, చింతవరం జెడ్పీ ఉన్నత పాఠశాల హెచ్ఎం శివసుబ్రమణ్యం తెలిపారు. చింతవరంలోని రేస్ పాఠశాలలో బుధవారం జాతీయ సైన్సుదినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులు పలు ప్రదర్శనలు నిర్వహించారు. పాఠశాల యాజమాన్యం సుబ్బయ్య, బాలచెన్నయ్య పాల్గొన్నారు.



దొరవారిసత్రం: మురుగు కాలువలు శుభ్రం చేసే యంత్రం గురించి వివరిస్తున్న విద్యార్థిని

కోటలో..

కోట : విద్యార్థులు సైన్స్ పట్ల మక్కువ పెంచుకోవాలని ఎంఈవో శైలజ సూచించారు. చిట్టేడు జెడ్పీ ఉన్నత పాఠశాలలో సైన్స్ దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు రూపొందించిన నమూనాలను తిలకించి బహుమతులు అందజేశారు.

ఆకట్టుకున్న సైన్స్ ప్రదర్శనలు

ఓజిలి: మండలంలోని ఆర్మేనిపాడు ఉన్నత పాఠశాలలో బుధవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు పలు నమూనాలను ప్రదర్శించారు. ఎంపీటీసీ రఘురామరాజు, వైఎస్సార్‌సీపీ నేత కొండూరు వెంకటసుబ్బరాజు, హెచ్ఎం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



వెంకటగిరి రూరల్ : ఏపీ మోడల్‌స్కూల్‌లో సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్న విద్యార్థులు

వాకాడులో..



సైన్స్ ప్రదర్శనలో విద్యార్థిని

వాకాడు : సాంకేతికతలో దేశ ఔన్నత్యాన్ని చాటి చెప్పిన సీవీ రామన్ స్ఫూర్తితో విద్యార్థులు నూతన ప్రాజెక్టులను ఆవిష్కరించాలని ఎంఈవో నసీం అలీ తెలిపారు. మండలంలోని పాఠశాలల్లో సైన్స్ దినోత్సవం నిర్వహించారు. స్థానిక సెయింట్‌పాల్స్ ఇంగ్లీష్ మీడియం స్కూలో విద్యార్థులు ప్రదర్శించిన నమూనాలను ఎంఈవో తిలకించారు. కరస్పాండెంట్ సుమంత్, పాల్గొన్నారు.

ఎంపీడీవో బాధ్యతల స్వీకరణ

పెళ్లకూరు: ఎంపీడీవోగా అన్నపూర్ణరావు బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న సురేష్‌బాబు బదిలీపై నెల్లూరు జిల్లా దుత్తలూరుకి వెళ్లారు. దాంతో ఆయన స్థానంలో ఇక్కడ ఏవోగా పని చేస్తున్న అన్నపూర్ణరావు బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఎంపీపీ పోలంరెడ్డి శేఖర్‌రెడ్డిని కలిశారు. పంచాయతీ కార్యదర్శి మధుమోహన్ పాల్గొన్నారు.

పోలీసులు బాధ్యతగా పనిచేయాలి

నాయుడుపేట టౌన్: పోలీసులు బాధ్యతగా పనిచేయాలని తిరుపతి రిజర్వుడ్ ఆర్ఎస్ఐ రాజశేఖర్ సూచించారు. నాయుడపేటలోని ఏఎల్‌సీఎం క్రీడా ప్రాంగణంలో నాయుడుపేట, గూడూరు, శ్రీకాళహస్తి, శ్రీసిటీ పోలీస్ డివిజన్ల పరిధిలోని ఏఎస్ఐలు, హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లకు ఎన్నికల విధులు, శాంతి భద్రతల పరిరక్షణపై మూడు రోజుల శిక్షణ ఇచ్చారు. బుధవారం ముగింపు కార్యక్రమం చేపట్టారు. అర్బన్, రూరల్ సీఐలు శ్రీనివాస్‌రెడ్డి, జగన్‌మోహన్ పాల్గొన్నారు.

నేడు మండల సమావేశం

గూడూరు రూరల్ : ఎంపీడీవో కార్యాలయంలో గురువారం మండల సర్వ సభ్య సమావేశం నిర్వహిస్తున్నట్టు ఎంపీడీవో కే రామచంద్ర తెలిపారు. జెడ్పీటీసీ, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొనాలన్నారు.

ఘనంగా పుష్పాధివాసం

చిల్లకూరు: తూర్పుకనుపూరులోని కామాక్షి సమేత మల్లికార్జున ఆలయంలో కుంభాభిషేకంలో భాగంగా బుధవారం విగ్రహాలకు పుష్పాధివాసం నిర్వహించారు. ఉదయం దేవతా మండపార్చన, హోమాలు చేశారు. ముత్యాలమ్మ ట్రస్టు బోర్డు చైర్ పర్సన్ సిద్ధారెడ్డి ఇంద్రసేనమ్మ, వారి కుటుంబ సభ్యులు పూజల్లో పాల్గొన్నారు.

